## క్లుప్తంగా

### అన్న క్యాంటీన్ తనిఖీ

**పిడుగురాళ్ల:** పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా అన్నా క్యాంటీన్‌ను ఉంచాలని మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. పట్టణంలోని అన్నా క్యాంటీన్‌ను సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వాహకులు పలు సూచనలు చేశారు.

### పాలసీదారులే కీలకం



**మాచర్ల:** జీవిత బీమా బలోపేతానికి ఏజెంట్లు, పాలసీదారులు కారణమని ఎల్ఐసీ మేనేజర్ నాగేంద్రబాబు అన్నారు. మాచర్ల ఎల్ఐసీ కార్యాలయంలో 68వ వారోత్సవాలు సోమవారం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీనియర్ బీమా ఏజెంట్ కె.నాగేశ్వరరావు, పాలసీదారులు, ఏజెంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసరులు యక్, సత్యనారాయణ, మార్కొండయ్య, రసూల్, బాబునాయక్ పాల్గొన్నారు.

### ఆరోగ్య బీమాపై శిక్షణ

**దుర్గి:** మండల పరిధిలోని హరిత రాయబారులకు సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆరోగ్య బీమా, ఆర్థిక అక్షరాస్యతపై ఐటీసీ, సెర్ప్ ఆధ్వర్యంలో మండల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఎంపీపీ ఏచూరి సునీత సాయిశంకర్, ఎంపీడీఓ లక్ష్మీ నారాయణ గుప్తా పాల్గొన్నారు. ఒక సంవత్సరానికి హరిత రాయబారులకు బీమా సొమ్ము తన సొంతంగా అందిస్తానని తెలిపారు. ట్రైనర్ బొల్లయ్య, జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ శ్రీనివాస్ పలు బీమా పథకాల ప్రయోజనాలను వివరించారు.

### సీసీ కెమెరాలు ఉంటేనే అనుమతులు



**పిడుగురాళ్ల:** వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద సీసీ కెమెరాలు కమిటీ సభ్యులు ఏర్పాటు చేసుకుంటేనే అనుమతులివ్వడం జరుగుతుందని పట్టణ సీఐ శ్రీరాం వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. నిమజ్జన సమయంలో వీడియోలు తీసి, అనంతరం పోలీస్ స్టేషన్‌కు పుటేజీని అందించాలని చెప్పారు. రాజకీయ పార్టీల పాటలు, డీజేలు ఊరేగింపులో ఉండకూడదని చెప్పారు.

సూర్యాస్తయం లోపు నిమజ్జనం చేసుకునే విధంగా ప్రతి కమిటీ సూచనలు పాటించాలన్నారు. పందిళ్ల వద్ద రాత్రిళ్లు ఒక వ్యక్తి విధిగా ఉండాలని చెప్పారు. ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించాలన్నారు. అనుమతి తీసుకునేప్పుడే నిమజ్జనం తేదీని ప్రకటించాలన్నారు. ఎస్ఐ ఎం.మోహన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### వైఎస్సార్‌కు ఘన నివాళి

**రెంటచింతల:** వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి సోమవారం పశర్లపాడు, పలు ప్రాంతాల్లో వైఎస్సార్ విగ్రహాలకు సర్పంచ్ షేక్ హస్సాన్, పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించారు. జెట్టిపాలెంలో సర్పంచ్ ఉదయకుమారి రమేష్, పార్టీ నాయకులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

**గురజాల:** వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు, పార్టీ మండల కన్వీనర్ సిద్దాడపు గాంధీ నగర పంచాయతీలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో సోమవారం నిర్వహించారు. స్థానిక జీఐసీ కాలనీలో కర్రా ప్రగతి కోటేశ్వరరావు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పులిపాడులో కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎంపీపీ నారాయణమ్మ, చర్లగుడిపాడులో వైస్ ఎంపీపీ శేషమ్మ, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, అంజిబాబు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు.

నగర పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడే జానీ, పట్టణ కన్వీనర్ కె.అన్నారావు, కో–ఆప్షన్ సభ్యుడు పీర్ అహ్మద్, ప్రసాద్, కౌన్సిలర్ అనిల్‌కుమార్, కాశీబాబు, ఆదినారాయణ దత్తు, బ్రహ్మానందారెడ్డి, అమరారెడ్డి పాల్గొన్నారు. పులిహోర పంపిణీ చేపట్టారు.





మాచర్లలో పులిహోర పంపిణీ



నారాయణపురంలో నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు



దుర్గి: కంచరగుంటలో నివాళి అర్పించిన నాయకులు



గురజాలలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ముత్యాలంపాడులో అన్నదానం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

# వైఎస్సార్ ఆశయాలు సాధించాలి

- వాడవాడలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాలు
- ఘనంగా నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



అడిలైడ్‌లో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న భారతీయులు

**దాచేపల్లి :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలు సాధించాలని నగర పంచాయతీ చైర్‌పర్సన్ కొప్పుల సుబ్బమ్మ అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నగర పంచాయతీ, మండల వ్యాప్తంగా వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. నారాయణపురంలోని రెడ్ల బజార్‌లోని వైఎస్సార్ విగ్రహానికి మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్, వైస్ చైర్మన్లు షేక్ ఖాదర్ బాషా, కె.విజయ్‌కుమార్ నేతలు నివాళులర్పించారు. పులిహోర పంపిణీ చేశారు. సారంగపల్లి అగ్రహారంలో ఎంపీపీ కె.జాను, ముత్యాలంపాడులో జెడ్పీటీసీ ఎం.ప్రకాష్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జి.పెదహనిమిరెడ్డి, మాదినపాడులో సొసైటీ అధ్యక్షుడు బి.లింగారెడ్డి, పొందుగలలో వైస్ ఎంపీపీ అబ్దుల్ సత్తార్, సర్పంచ్ అంకిరెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ, సర్పంచ్‌లు నాగిరెడ్డి, వెంకటచారి, వెంకటకోటయ్య, ఇమామ్ వలి, కౌన్సిలర్లు గురువులు, వెంకట్రామయ్య, వీరారెడ్డి, వెంకటరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ధర్మదేవ్, నాయకులు జంపాలరెడ్డి, వెంకటరెడ్డి, తిరుపతిరెడ్డి, వెంగళరెడ్డి, రామకృష్ణారెడ్డి, హనుమంతరావు, నరసింహరావు పాల్గొన్నారు.

**విజయపురిసౌత్:** వైఎస్సార్ సీపీ నాయకుడు తంగిరాల రామిరెడ్డి సోమవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ముఖ ద్వారం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. రమేష్, ముసలయ్య, బ్రహ్మం, రామదాసు, అప్పలస్వామి, శ్రీను, వెంకటరమణ, ఇస్మాయిల్, భవిరి నాగరాజు, పూరి, భూలోక, మల్లి శ్రీను, సుమన్, లక్ష్మీనారాయణ, సునీల్, భవిరి ఫణి, రమణ, వెంకట్రావు పాల్గొన్నారు.



నారాయణపురంలో నివాళులర్పించిన నాయకులు, కార్యకర్తలు



మాచర్ల రింగురోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి నాయకుల నివాళి

**కారెంపూడి:** కారెంపూడి ఎంపీపీ బొమ్మిన సావిత్రి, ఎంపీటీసీ షేక్ ఆరీఫ్, మహిళా నేత కిల్లా రత్నకుమారి సోమవారం వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రసాద్, మొహమ్మద్ పాల్గొన్నారు. పోతురాజుగుట్టలో బుడిగి జంగాలు వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. పులిహోర పంపిణీ చేశారు.

**రెంటచింతల:** జన హృదయ నేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగు జాడల్లో నడుద్దామని ఎంపీపీ సంపూర్ణమ్మ, ఎంపీటీసీ ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా స్థానిక మాచర్ల– గుంటూరు రోడ్డులో ఉన్న వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నేతలు ముత్తయ్య, ప్రతాప్‌రెడ్డి, లూర్థు మర్రెడ్డి, రాజారెడ్డి, సాగర్ మర్రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, రాయపురెడ్డి పాల్గొన్నారు.



రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు



దుర్గిలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకుల నివాళి

**మాచర్ల:** వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు, శ్రీశైలం ట్రస్టు బోర్డు మెంబర్ మేరాజోత్ హనుమంత్ నాయక్, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కామనబోయిన కోటయ్య కౌన్సిలర్లు, పలువురు నాయకులు సోమవారం పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు పోలా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గురవయ్య, సంతోష, బాలస్వామిరెడ్డి, మురళి, రామాంజనేయ రెడ్డి, వేణు, సుందరరావు, పార్టీ నాయకులు హనిమిరెడ్డి, మధు, రత్నరాజు, సర్పంచ్ కె.శ్రీను నాయక్, మాద్యా నాయక్, నాగేశ్వరరావు, బొంగురు, థావుర్యా నాయక్, అమర్ పాల్గొన్నారు.



నాగార్జున సాగర ముఖ ద్వారం వద్ద వైఎస్సార్ విగ్రహానికి నివాళి

**దుర్గి:** మండల కేంద్రంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వెలిదండి గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని, నివాళులర్పించారు. పార్టీ నాయకులు పెద్ద బ్బాయ్, చిన వెంకటయ్య, ఆదిరెడ్డి, వెంకటేశ్వర్లు, కొండలు, నరసింహారావు, మాణిక్యం, గోపాల్, కొండలు, వెంకటరెడ్డి, శివ పాల్గొన్నారు. కంచర గుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించి, కొబ్బరి కాయలు కొట్టారు. పులిహోర పంపిణీ చేశారు. సర్పంచ్ రామారావు, ఎంపీటీసీ కృష్ణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు వాసు, నాయకులు సుధా గోవిందరావు, నికోదేవ్, చందు, సుబ్బారావు, సూరి, దానయ్య, విజయ్ పాల్గొన్నారు.

**పిడుగురాళ్ల:** పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమం సోవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌కుమార్, చింతా వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ జైలాబ్దిన్, కో–ఆప్షన్ సభ్యుడు జాని, స్వామి, జెడ్పీటీసీ శివాయాదవ్, ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, మందా సుధీర్, కందులూరి శివయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**మాచవరం:** పల్నాడు హాస్పిటల్ అధినేత డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ సోమవారం వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మండపాల సెంటర్, ఎస్సీ కాలనీలో జరిగిన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జెడ్పీటీసీ శివాయదవ్, ఎంపీటీసీ గురవయ్య, సర్పంచ్ నరేష్, వెలిశెల అనిల్‌కుమార్, కో–ఆప్షన్ మెంబర్ జానీ, నరసింహారావు, లైమన్, రాజు, నర్సయ్య పాల్గొన్నారు.



కారెంపూడిలో వైఎస్సార్ విగ్రహానికి ప్రజాప్రతినిధుల నివాళి



మాచర్ల బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి

**పిడుగురాళ్ల:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతిని వైఎస్సార్ సీపీ అభిమానులు ఆస్ట్రేలియాలోని అడిలైడ్‌లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాలులర్పించారు. పేదలకు ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు రామ్, వంశీ, విజయ్, వర్ధన్, ఉదయ్, కృష్ణారావు, భాస్కర్ తదితరులున్నారు.



మాచవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్,నేతలు



కొత్తపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి



వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పశర్లపాడులో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన నేతలు



కారెంపూడి: గాదెవారిపల్లెలో నివాళులర్పిస్తున్న నాయకులు



శ్రీరాంపురం తండాలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేరాజోత్ హనుమంత్ నాయక్

# ముంపు పంటల పరిశీలన

**మాచర్ల:** మండల ఉద్యానవన శాఖాధికారి ఎన్.సురేష్ సోమవారం పంట పొలాలను సందర్శించారు. ముంపునకు గురైన మిరప పంట రక్షణ జాగ్రత్తలను రైతులకు వివరించారు. తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు.

**రెంటచింతల:** మండల వ్యవసాయ శాఖాధికారి బి.బ్రహ్మారెడ్డి సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని నారుమడులు, వరి పంట పొలాలను సందర్శించారు. నాట్లు వేసిన పొలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.

**మాచవరం:** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో నీట మునిగిన పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. శాస్త్రవేత్తలు ఎం.శివకుమారి, డాక్టర్ వెంకట రాములు, డాక్టర్ ఎన్.సాంబశివరావు, ఏడీఏ బి.శ్రీకృష్ణదేవరాయలు, ఏఓ కె.రామమ్మ ఉన్నారు.

**కారెంపూడి:** మండలంలోని ఒప్పిచర్ల, పెదకొదమగుండ్ల గ్రామాల్లో పత్తి, వరి, మిరప, కంది పంటలను శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. పత్తిలో కాయకుళ్లు వచ్చే అవకాశం ఉందని గుర్తించారు. నివారణ చర్యలు వివరించారు. డీడీఏ డాక్టర్ శివకుమారి, శాస్త్ర వేత్తలు డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ వెంకటరమణ, ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు, ఎంఏవో యలమందారెడ్డి ఉన్నారు.



పత్తి పంటని పరిశీలిస్తున్న ఎంపీపీ జాను

**పిడుగురాళ్లరూరల్:** ఉద్యాన శాఖాధికారి వై.మోహన్ చెన్నాయిపాలెం, తుమ్మలచెరువు, బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఉద్యాన పంటలను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతులకు తగు సలహాలు, సూచనలు అందించారు.

**దాచేపల్లి:** భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎంపీపీ కందుల జాను కోరారు. సారంగపల్లి అగ్రహారం, కొత్తూరు, మాదినపాడు గ్రామాల్లో సోమవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మిరప, కంది పంటలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఎకర పత్తి పంటకు రూ.30వేలు, మిరపకు రూ.40వేల చొప్పున నష్టం వాటిల్లిందని, మొక్కలు ఉరకెత్తడంతో పీకేస్తున్నామని రైతులు ఎంపీపీకి వివరించారు. రైతులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. వైస్ ఎంపీపీ అబ్దుల్ సత్తార్ ఉన్నారు.

### ఇళ్లను వదలని వరద నీరు

**మాచర్ల:** మాచర్ల పట్టణంలో సోమవారం వరకు వర్షం తగ్గుముఖం పట్టింది. ఉదయం చంద్రవంక వాగు ఉధృతి పూర్తిగా తగ్గి పోయింది. మాచర్ల నుంచి జమ్మలమడకకు రాకపోకలు ప్రారంభమయ్యాయి.

### మాచర్ల ఆర్టీసీ డిపోకు రూ.16 లక్షల నష్టం

**మాచర్ల:** భారీ వర్షాలకు ప్రజా రవాణా స్తంభించింది. ఆర్టీసీ బస్సు సర్వీసులు పూర్తి స్థాయిలో నడపలేక పోవడంతో మూడు రోజుల్లో మాచర్ల డిపోకు రూ.16 లక్షల నష్టం వచ్చినట్లు డిపో మేనేజర్ ఆర్.పిచ్చయ్య సోమవారం తెలిపారు. గుంటూరు, హైదరాబాద్, పిడుగురాళ్ల సర్వీసులన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు. వర్షాలు తగ్గితే అన్ని సర్వీసులను పునరుద్ధరిస్తామని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**దాచేపల్లి :** మండలంలోని రామాపురం మత్యకారుల కాలనీని సోమవారం వరద నీరు వదల్లేదు. 60 ఇళ్లు నీళ్లలో నానిపోతున్నాయి. స్థానిక హైస్కూల్‌లోని పునరావస కేంద్రంలో తలదాచుకుంటున్నారు.

### వికసిత్ ఆంధ్రాపై సమీక్ష

**వెల్దుర్తి:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్ నాయక్ అధ్యక్షతన సోమవారం వికసిత్ భారత్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఏఎస్ఓ మల్లికార్జునరావు పాల్గొని, మాట్లాడారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా రాష్ట్రంలో 15 శాతం జీపీఏ సాధించేందుకు కార్యక్రమాల రూపకల్పనకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోపాల్ సింగ్ నాయక్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### అన్నదానం

**కారెంపూడి:** స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో సోమవారం గ్రామానికి చెందిన చిట్టిప్రోలు పూర్ణచంద్రరావు కుటుంబం 500 మందికి అన్నదానం చేసింది. గోల్డ్ మర్చంట్ అసోషియేషన్ అధ్యక్షుడు కొలిశెట్టి మల్లికార్జునరావు, ముచ్చర్ల రాముడు, భవిరిశెట్టి రామారావు పాల్గొన్నారు.